**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.24.04.2021.**

**<u>"విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో రాత్రి కర్ఫ్యూ సందర్భంగా ప్రజలు పాటించవలసిన నియమాలు"</u>**

**..... విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు .....**

కరోనా మహమ్మారి విస్తృత వ్యాప్తి కారణంగా మునుపెన్నడూ లేని విధంగా కఠినమైన లాక్‌డౌన్ అనంతరం మనం బయటపడ్డాము. కాని కరోనా మొదటి దశ తగ్గుతుందని ఆశించిన క్రమంలోనే అకస్మాత్తుగా శరవేగంగా సెకండ్ వేవ్ కరోనా కేసులు వ్యాప్తి చెందుతున్నాయి. ఇందుకు మనం స్వీయ నియంత్రణ పాటించకపోవడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శాలను పాటించకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు.

కరోన వైరస్ సెకండ్ వేవ్ విస్తృత వ్యాప్తి నివారణలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దని, విజయవాడ నగరంలో ఎక్కువ కరోనా కేసులు నమోదవుతున్నా, కొందరు ఇదేమి పట్టనట్లు అజాగ్రత్తగా వ్యవవహరిస్తున్నారు. తమ స్వీయ భద్రత, ఇతరుల రక్షణను విస్మరించి మాస్కులు లేకుండా సంచరిస్తున్నారు. కరోనా వైరస్ నియంత్రణలో ప్రజలు తమ వంతు బాధ్యతను గుర్తించి, ఇతరుల ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో ఉంచుకుని తప్పని సరిగా మాస్కులు ధరించాలి.

కొందరు ప్రజలు మాస్కులను నోరు, ముక్కు కప్పి ఉంచేలా ధరించ కుండా నామమాత్రంగా వేసుకుంటున్నారని, దీనివల్ల వైరస్ సోకే ప్రమాదముందనే విషయాన్ని విస్మరిస్తున్నారని, మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉందని, తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని, దీంతో పాటు భౌతిక దూరం పాటించాలని, నిత్యావసరాలు, కూరగాయలు, మందులు, తదితర దుకాణాలకు వెళ్ళిన సందర్భాలలో భౌతిక దూరం పాటించాలని, షాపింగ్ మాల్స్, దుకాణాల యజమానులు కూడా వారి యొక్క వ్యాపార ప్రాంగణాలలో కూడా ప్రజలు భౌతిక దూరం పాటించేలా తగు చర్యలు తీసుకోవాలి.

ప్రతి రోజు రాత్రి 10 గంIIల నుండి ఉదయం 5 గంIIల వరకు రాత్రి కర్ఫ్యూ అమలు జరుగుతుందని ఈ సందర్భంగా :

- ⇨ హాస్పిటల్స్, మెడికల్ షాపులు, అంబులెన్స్ సర్వీసెస్, పాల వాహనాలు, పెట్రోల్ మరియు గ్యాస్ ట్యాంకర్‌లు మరియు నిత్యావసర వస్తువులు (బియ్యం, పప్పులు మరియు కిరాణా సరుకులు), మాంసం, చేపలు ఇతర పౌల్ట్రీ ఉత్పత్తుల సరఫరా చేయు వాహనాలను తప్ప మరే ఇతర వాహనాలకు అనుమతి ఉండదు.
- ⇨ ప్రజలు అనవసరంగా రాత్రి కర్ఫ్యూ సమయంలో రోడ్లమీద తిరగరాదు, ప్రభుత్వ అధికారులు, వైద్య సిబ్బంది, అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు మరియు విమానాశ్రయాలకు, రైల్వే స్టేషన్‌లకు, బస్ స్టాండ్‌లకు వెళ్ళు వ్యక్తులు తమ ప్రయాణమునకు సంబంధించిన టికెట్‌లను చూపించిన ఎడల అనుమతించబడును, అనవసరంగా రోడ్ల మీద తిరిగే వారికి అనుమతి లేదు.
- ⇨ రాత్రి కర్ఫ్యూ సమయంలో అంతర్ రాష్ట్ర రవాణా వాహనాలు అనుమతించబడును.
- ⇨ అనారోగ్యంతో బాధపడుతున్న రోగుల కోసం ఆటోలు, క్యాబ్‌లు వంటి ఇతర వాహనాలను అనుమతించబడును.
- ⇨ రాత్రి కర్ఫ్యూ సమయంలో వాహనాల రాక పోకలు మరియు ప్రజల కదలికలను నియంత్రించడానికి ముఖ్యమైన కూడళ్ళ వద్ద బారికేడింగ్ ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను నియంత్రిచబడును.
- ⇨ విజయవాడ నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో అవసరమైన ప్రదేశాలలో పోలీస్ పికెట్లు, మరియు పెట్రోలింగ్ పార్టీలు ఏర్పాటు చేసినారు.

***(మిగతాది తరువాత పేజీలో...)***

- ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా, టెలీ కమ్యూనికేషన్, పెట్రోల్ బంక్‌లు, వాటర్ & ఎలక్ట్రికల్ డిపార్ట్ మెంట్, కోల్డ్ స్టోరేజ్, వేర్‌హౌసింగ్, ప్రవేట్ సెక్యూరిటీ సర్వీస్‌లు, ఫుడ్ డెలివరీ వారికి మరియు అత్యవసర/నిత్యవసర సర్వీసు సేవలకు మరియు దానికి సంబంధించిన వారికి మాత్రమే అనుమతి కలదు.

***రాత్రి కర్ఫ్యూ సందర్భంగా ప్రజలనుద్దేశించి పోలీస్ కమీషనర్ గారు:***

- ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రారాదు, ఒక వేళ బయటకు వచ్చినచో తప్పని సరిగా ప్రతి ఒక్కరూ మాస్క్‌ను ధరించాలి గుంపులు గుంపులుగా తిరగరాదు.
- రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, ఎయిర్ పోర్ట్‌లకు వెళ్ళు వారు తమ ప్రయాణాలకు సంబంధించిన టికెట్‌లను చూపించాలి.
- ఇళ్ళలో ఉన్న వారు ప్రతి ఒక్కరూ మాస్కులు ధరిస్తూ, సామాజిక దూరం పాటిస్తూ, శానిటైజర్‌తో చేతులను శుభ్రం చేసుకుంటు కోవిడ్ నిబంధనలను పాటించాలి.
- ఇంటిలో ఉంటున్నాముకదా అని చుట్టు ప్రక్కల వారు ఒక చోట సమావేశమై పార్టీలు, ఫంక్షన్‌లు వంటి ఇతరేతర కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఒక చోట సమావేశం అవ్వడం వంటి కార్యక్రమాలను చేయడం వలన కరోనా సోకే అవకాశం వుంది, కావున ప్రజలు దీనిని గమనించి తగు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా వుండాలి.
- రాత్రి కర్ఫ్యూ సందర్భంగా ప్రజలు పోలీసు వారికి సహకరిచాలి.
- దేవాలయాలు/మసీదులు/చర్చిలు వంటి మందిరాలలో రాత్రి సమయంలో ప్రార్థనలు, సమావేశాలు వంటి కార్యక్రమాలను నిర్వహించరాదు.
- కోవిడ్ దృష్ట్యా కర్ఫ్యూ నియమాలను అతిక్రమించిన వారిపై సెక్షన్ 188 ఐ.పి.సి. మరియు విపత్తు నిర్వహణ చట్టం 51 నుండి 58 ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ప్రజలు తెలుసుకోవాలి అని సూచనలు ఇచ్చినారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు మరియు పోలీస్ ఉన్నతాధికారులు రాత్రి కర్ఫ్యూ సందర్భంగా రోడ్ల మీదకు వచ్చి పోలీస్ విధులను పర్యవేక్షించినారు.

--x--